



# కరపత్రం

SINCE 2014

శుక్రవారం ఏప్రిల్ 18 2025 | సంపుటి :0 | సంచిక :186 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4


## సచివాలయం వద్ద ఉద్రిక్తత..

### ఉద్యోగ భద్రత కల్పించాలంటూ పార్ట్‌టైం అధ్యాపకుల ఆందోళన



హైదరాబాద్: సచివాలయం వద్ద ఉద్రిక్తత నెలకొన్నది. తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, జీవో 21న సవరించాలని డిమాండ్ చేస్తూ యూనివర్సిటీల పార్ట్‌టైం అధ్యాపకులు సెక్రటేరియట్‌ను ముట్టడించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. సెక్రటేరియట్‌లోకి వెళ్లేందుకు ప్రయత్నించడంతో వారిని పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులకు, పార్ట్‌టైం లెక్చరర్లకు మధ్య వాగ్వాదం, స్వల్ప తోపులాట జరిగింది. అనంతరం వారిని వానుల్లో ఎక్కించి అక్కడి నుంచి తరలించారు. ఈ సందర్భంగా తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, నియామకాల్లో వెయిటేజీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని అన్ని వర్సిటీల్లో 900 మంది పార్ట్‌టైం అధ్యాపకులు ఉన్నారని, జీవో 21 ప్రకారం రెగ్యులర్ అధ్యాపక పోస్టులు భర్తీ చేస్తే తమ ఉద్యోగాలు పోతాయన్నారు. దీంతో తమ కుటుంబాలు రోడ్డుపాలు కావాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు. అధ్యాపక నియామకాల్లో పార్ట్‌టైం అధ్యాపకులకు ప్రథమ ప్రాధాన్యం కల్పించాలని కోరారు. జీవో 21కి వ్యతిరేకంగా పార్ట్ టైమ్ అధ్యాపకులు గత కొన్ని రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహించిన విషయం తెలిసిందే.

## బ్రిటిష్ వాళ్లకే భయపడలే..

## ఆఫ్టాల్ మీరెంత..?




2లో

### సీబీఐ, ఈడీపై ఆధారపడి భాజపా ప్రభుత్వాన్ని నడుపుతోంది: మంత్రి పొన్నం

- గాంధీ కుటుంబంపై కక్ష సాధింపు ఆరోపణ
- దేశాభివృద్ధికి త్యాగం చేసిన గాంధీ కుటుంబం ఇప్పుడు కక్ష సాధింపులకు గురవుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు.
- కాంగ్రెస్ నాయకత్వాన్ని బలహీనపరచేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందని ఆరోపించారు.
- రాజకీయ వేధింపుల ఆరోపణలు
- సీబీఐ, ఈడీ వంటి సంస్థల ద్వారా BJP ప్రభుత్వం వేధింపులకు పాల్పడుతోందని అన్నారు.




సిద్దిపేట: దేశాభివృద్ధి కోసం త్యాగం చేసిన గాంధీ కుటుంబం కక్ష సాధింపులకు గురవుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సిద్దిపేట జిల్లాలోని హుస్నాబాద్‌లో ఆయన పర్యటించారు. ఎల్లమ్మ చెరువు కట్ట సుందరీకరణ పనులను పరిశీలించిన అనంతరం మాట్లాడారు. కాంగ్రెస్ నాయకత్వాన్ని బలహీనపరచాలని వేధింపులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఇది కచ్చితంగా రాజకీయ కక్ష సాధింపే అన్నారు.
"సీబీఐ, ఈడీపై ఆధారపడి భాజపా ప్రభుత్వాన్ని నడుపుతోంది. మిత్రపక్షాలు ఎంత అవినీతి చేసినా ఆ పార్టీ వాళ్లు మాట్లాడలేదు. రాజకీయ ప్రత్యర్థులపై కక్ష సాధింపు ధోరణి మంచిది కాదు. దేశం మొత్తం గాంధీ కుటుంబానికి అండగా ఉంటుంది. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపడతాం" అని పొన్నం ప్రభాకర్ తెలిపారు.

## జపాన్ పర్యటనలో తొలిరోజే కీలక ఒప్పందం

### వ్యాపార దిగ్గజం మారుబెనీ కంపెనీ ఆసక్తి
### ఫ్యూచర్ సిటీలో వేయికోట్ల పెట్టుబడికి అంగీకారం
### సిఎం రేవంత్‌తో కంపెనీ ప్రతినిధుల భేటీ




సీఎం రేవంత్ రెడ్డి బృందం జపాన్ పర్యటనలో తొలి రోజునే కీలకమైన పెట్టుబడుల ఒప్పందం కుదిరింది. జపాన్ కు చెందిన వ్యాపార దిగ్గజం మారుబెనీ కంపెనీ తెలంగాణలో పెట్టుబడులకు ముందుకొచ్చింది. హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో నెక్స్ట జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేసేందుకు మారుబేని కంపెనీ సంసిద్ధత తెలిపింది. టోక్యోలో ఆ కంపెనీ ప్రతినిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలుసుకున్నారు. ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలు, పెట్టుబడులపై చర్చించారు. దాదాపు రూ. 1,000 కోట్ల ప్రారంభ పెట్టుబడితో మారుబెనీ కంపెనీ ఈ ప్రాజెక్టును చేపట్టనుంది. దశల వారీగా ఫ్యూచర్ సిటీ-లో 600 ఎకరాల్లో ప్రపంచ స్థాయి, నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్ ను అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేసుకుంది. అందుకు సంబంధించిన లెటర్ ఆఫ్ ఇం-టె-ంట్ పై ముఖ్యమంత్రి సమక్షంలో ప్రభుత్వ అధికారులు, కంపెనీ ప్రతినిధులు సంతకాలు చేశారు. జపాన్ కంపెనీలతో పాటు- ఇతర మల్టీ నేషనల్ కంపెనీలు హైదరాబాద్‌లో తమ తయారీ ఎ÷-లాంట్లను ఏర్పాటు- చేసేందుకు వీలుగా ఈ ఇండస్ట్రియల్ పార్క్ అభివృద్ధి చేస్తారు. దీంతో దాదాపు రూ. 5,000 కోట్లకు పైగా పెట్టు-బడును ఆకర్షించే అంచనాలున్నాయి. మారుబేని ఇండస్ట్రియల్ పార్క్ ప్రధానంగా ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఫార్మా, ప్రెసిషన్ ఇంజనీరింగ్, ఏరోస్పేస్ , డిఫెన్స్ రంగాలపై దృష్టి పెడుతుంది. అధునాతన తయారీ రంగాల్లో విదేశీ పెట్టు-బడులను ఆకర్షించడంతో పాటు- నైపుణ్యం కలిగిన ఉపాధి అవకాశాలను సృష్టించాలనే తెలంగాణ లక్ష్యాలకు అనుగుణంగా ఈ ప్రాజెక్టు చేపడుతారు. చర్చల సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్‌లో కొత్తగా అభివృద్ధి చేస్తున్న ఫ్యూచర్ సిటీ-కి మారుబేనికి స్వాగతం పలికారు. ఫ్యూచర్ సిటీ-లో అభివృద్ధి చేసే మొట్టమొదటి పార్కు ఇదేనని అన్నారు. దీంతో తెలంగాణలో దాదాపు 30 వేల ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ అవకాశాలు అందుబాటు-లోకి వస్తాయని, జీవనోపాధి మెరుగుపడుతుందని అన్నారు. తెలంగాణలో వ్యాపారానికి అనువైన అవకాశాలున్నాయని మారుబేనికి ప్రభుత్వం తరఫున తగినంత మద్దతు ఉంటుందని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు.




2లో

## ప్రభుత్వాన్ని కూలగొట్టాల్సిన ఖర్మ మాకు లేదు: కేటీఆర్




2లో

### హైదరాబాద్ ఇక్రిశాట్‌లో బోనులో చిక్కిన చిరుత




హైదరాబాద్: నగరంలోని ఇక్రిశాట్‌లో చిరుత కలకలం రేగింది. అటవీశాఖ ఏర్పాటు చేసిన బోనులో చిక్కడంతో శాస్త్రవేత్తలు, సిబ్బంది ఊపిరిపీల్చుకున్నారు. రెండు మూడు రోజులుగా ఇక్రిశాట్ పరిశోధన క్షేత్రాల్లో చిరుత సంచరిస్తోంది. సిబ్బంది ఫిర్యాదుతో అటవీశాఖ అధికారులు బుధవారం ఉదయం సీసీ కెమెరాలు, బోను ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో చిరుత చిక్కింది. హైదరాబాద్ జూ పార్కుకు అధికారులు తరలించనున్నారు.

### హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ నేతల ధర్నా



2లో

హైదరాబాద్: నేషనల్ హెరాల్డ్ కేసులో ఏఐసీసీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ పేర్లను ఛార్జ్‌షీట్‌లో చేర్చడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ధర్నా చేపట్టారు.


### ఇంటర్ ఆర్ట్స్, భాషా సబ్జెక్టుల్లో.. అంతర్గత మార్కులు

ఇంటర్‌లో ఆర్ట్స్ గ్రూపుతోపాటు భాషా సబ్జెక్టుల్లో అంతర్గత(ఇంటర్నల్) మార్కులు ప్రవేశపెట్టాలని ఇంటర్ బోర్డు భావిస్తోంది. 100 మార్కుల్లో 20 మార్కులకు ప్రాజెక్టులు/అసైన్‌మెంట్ తదితరాల పేరిట ఇంటర్నల్ మార్కులు కేటాయించి.. 80 మార్కులకు రాత పరీక్ష జరపాలన్నది ఆలోచన.

2లో



# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ప్రణవ్..



**కరపత్రం ప్రతినిధి హుజురాబాద్ ఏప్రిల్ 17**

పేద కుటుంబంలో ఉండి పరిస్థుతులు బాగోలేక ఆసుపత్రుల పాలైన వారిని సీఎంఆర్ఎఫ్ చెక్కుల రూపంలో ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందు వరసలో ఉంటుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల



ప్రణవ్ అన్నారు.గురువారం రోజున హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 5 మండలాలు,2 పట్టణాలకు సంబంధించిన 183 లబ్దిదారులకు,76 లక్షల విలువచేసే చెక్కులను లబ్దిదారులకు స్వయంగా ప్రణవ్ అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ చెక్కులు వచ్చిన వెంటనే లబ్దిదారులకు అందజేస్తున్నామని,వారు వెంటనే బ్యాంక్ లో డిపాజిట్ చేసుకోవాలని సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిననాటినుండి 1,500 కోట్ల పై చిలుకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశామని,అర్హులైన లబ్ధిదారులకు ఆదుకోవడంలో రాజకీయాలకతీతంగా ఉంటామని,సీఎంఆర్ఎఫ్ చెక్కుల విషయంలో పార్టీ కార్యాలయానికి వచ్చిన వెంటనే అధికారులకు పంపించి చెక్కులు త్వరగా వచ్చేలా కృషి చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మంత్రి కొండ సురేఖకు ఫోటోను బహుకరించిన తెలంగాణ రాష్ట్ర పద్మ సమైక్య ఉపాధ్యక్షులు సిలివేరి శ్రీకాంత్ నేత



**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట ఏప్రిల్ 17**

తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి వర్యులు కొండ సురేఖను గురువారం రోజున హైదరాబాదులోని మినిస్టర్ క్వార్టర్స్ లో జమ్మికుంట పట్టణానికి చెందిన తెలంగాణ రాష్ట్ర పద్మ సమైక్య ఉపాధ్యక్షులు సిలువేరు శ్రీకాంత్ నేత మర్యాదపూర్వకంగా కలిసి మంత్రి కొండ సురేఖకు ఫోటోను బహుకరించారు ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పద్మ సమైక్య ఉపాధ్యక్షులు సిలువేరు శ్రీకాంత్ నేత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పద్మశాలి కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి కొండ సురేఖ దృష్టికి తీసుకువెళ్లగా సానుకూలంగా స్పందించిన మంత్రి తెలంగాణ రాష్ట్రంలో పద్మశాలి కులస్తుల సంక్షేమంతో పాటు వారు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తెలంగాణ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తానని అన్నారు

# జీడీకే 1 సిఎస్పిలో టీబీజీకేఎస్ ఫిట్ సెక్రెటరీ పరిచయ కార్యక్రమం



**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని ఏప్రిల్ 17:**

ఆర్జీ వన్ పరిధిలో జీడికే వన్ సిఎస్పి సెక్రటరీ, కమిటి పరిచయ కార్యక్రమం సీఎస్పీ ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఫిట్ సెక్రటరీగా ఎన్నికైన పుప్పాల రవీందర్ ని ఇంచార్జ్ హెచ్ఓడీ హరీష్ కి పరిచయం చేశారు. ఈ సందర్భంగా ఆర్జీ వన్ ఉపాధ్యక్షులు వడ్డేపల్లి శంకర్ మాట్లాడుతూ కార్మికులకు ఏ సమస్య వచ్చినా టీబీజీకేఎస్ యూనియన్ ముందుండి పోరాడుతుందని, గత పది సంవత్సరాల్లో కార్మికులకు అనేక హక్కుల సాధించిందని, ఇప్పుడు కూడా కార్మికుల పక్షాన నిరంతరం పోరాడుతూ వారి సమస్యల పరిష్కారానికి ముందుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేస్ జాయింట్ సెక్రెటరీ చెల్పురి సతీష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ పోలాడి శ్రీనివాసరావు, దూట శేషగిరి, మీస రాజు, ఉప్పులేటి తిరుపతి, వాసర్ల జోసెఫ్, జనగామ మల్లేష్, కొప్పుల శ్రావణ్, మీస రాజు, భాస్కర్, తొగరి నరేష్, దేవేందర్ ,ప్రసాద్, రాజ్ కుమార్, శ్రీనివాసరెడ్డి, అనురాజ్, మల్లారెడ్డి విక్రమ్, సాధిక్ అలీ, తిరుపతి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రిటిష్ వాళ్లకే భయపడలే.. ఆఫ్ట్రాల్ మీరేంత..? బీజేపీపై భట్టి ఫైర్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై ఈడీ తప్పుడు కేసులు పెట్టిందని.. కాంగ్రెస్ ను చూసి బీజేపీ భయపడుతోందని డిప్యూటీ సీఎం విక్రమార్క అన్నారు. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్ పేర్లను చేర్చడాన్ని నిరసిస్తూ టీపీసీసీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ మేరకు హైదరాబాద్ ఈడీ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి మాట్లాడుతూ.. సోనియా, రాహుల్ పై పెట్టిన కేసులకు భయపడి ధర్నా చేయడం లేదని.. ప్రజాస్వామయ్యం కోసం పోరాటం చేస్తున్నామని చెప్పారు. దేశ స్వాతంత్ర్యం కోసం నెహ్రూ నేషనల్ హెరాల్డ్ పత్రిక పెట్టారు. ఆ నేషనల్ హెరాల్డ్? పేపర్?ను చూసి బీజేపీ భయపడుతోందన్నారు. ఇందిరా, రాజీవ్ దేశం కోసం త్యాగం చేశారు. గాంధీ ఫ్యామిలీ అనాడు బ్రిటిష్ వాళ్లకే భయపడలేదు.. అలాంటిది మోడీ ఎంత అని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సోనియా, రాహుల్ కేసులకు భయపడే వ్యక్తులు కాదన్నారు. బీజేపీ తన కీలుబొమ్మ ఈడీతో కాంగ్రెస్?ను భయపెట్టాలనుకుంటే అది జరిగే పని కాదని స్పష్టం చేశారు. తెలంగాణ మాదిరిగా దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని కేంద్రాన్ని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు.

రాహుల్ డిమాండ్?కు ప్రధాని మోడీ భయపడ్డారు. అందుకే కులగణన టాపిక్ డైవర్ట్ చేసేందుకు రాహుల్, సోనియాలపై తప్పుడు కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో సంక్షేమ పాలన చేస్తున్నామని.. దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా కులగణన మేం చేసి చూపించామన్నారు. బలహీన వర్గాల లెక్కలు ఎంతో తీసి.. వారి ఫలాలు వారికే దక్కాలే చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అధికారం ఉన్నా లేకపోయినా కాంగ్రెస్ ప్రజాస్వామ్యం కోసం పోరాటం చేస్తోందన్నారు.

తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని విమర్శించారు. ఈడీ పేరుతో ప్రతిపక్ష నేతలను బీజేపీ వేధిస్తోందని ఫైర్ అయ్యారు. మోడీ, అమిత్ షాల సొంత రాష్ట్రం గుజరాత్?లో బీజేపీని ఓడించేందుకు వస్తున్నామన్నారు. ఎస్సీ వర్గీకరణ, కులగణన చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని చెప్పారు.

# బిల్లులపై గడువు.. స్పందించిన ధన్‌ఖడ్

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రపతికి ఇటీవల సుప్రీం గడువు విధించిన నేపథ్యంలో ఉప రాష్ట్రపతి ధన్‌ఖడ్ స్పందించారు.

ఇంటర్నెట్‌డెస్క్: శాసనసభలు ఆమోదించిన బిల్లులపై రాష్ట్రపతికి గడువు విధిస్తూ ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. దీనిపై తాజాగా ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ స్పందించారు. న్యాయస్థానాలు రాష్ట్రపతికి ఆదేశాలు ఇచ్చే పరిస్థితి ఉండకూడదని వ్యాఖ్యానించారు.

శాసనసభలు ఒకటికి రెండు సార్లు ఆమోదించిన బిల్లులను గవర్నర్లు ఆమోదం తెలపకుండా కాలయాపన చేయడం, రాష్ట్రపతి పరిశీలనలో ఉన్నవీ తీవ్ర జాప్యానికి గురికావడంపై ఇటీవల సుప్రీంకోర్టు సంచలన నిర్ణయం తీసుకుంది. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ అంశంలో గవర్నర్‌తో పాటు రాష్ట్రపతికీ గడువు విధించింది. గరిష్ఠంగా మూడు నెలల్లోగా ఆ బిల్లులను ఆమోదించడమో, తిప్పి పంపించడమో చేయాలని నిర్దేశించింది. కేసు విచారణ సందర్భంగా కేంద్ర హోంశాఖ సూచించిన 3 నెలల వ్యవధిని.. పరిశీలన నిమిత్తం గవర్నర్లు పంపించిన రాష్ట్రాల బిల్లులపై రాష్ట్రపతి నిర్ణయం తీసుకోవడానికి గడువుగా విధించడం సముచితమని భావించినట్లు ధర్మాసనం తెలిపింది.

# జపాన్ పర్యటనలో తొలిరోజే కీలక ఒప్పందం



మొదటిపేజీ తరువాయి

దేశంలోనే మొట్టమొదటి నెట్ జీరో సిటీ-గా ఫ్యూచర్ సిటీ- అభివృద్ధి చెందుతుందని, అందులో మారుబేని పెట్టు-బడులకు ముందుకురావటం సంతోషంగా ఉందన్నారు. భారత దేశంతో జపాన్ కు ఏళ్లకేళ్లుగా ఉన్న స్నేహ సంబంధాల దృష్ట్యా పెట్టుబడిదారులు తెలంగాణను తమ స్వస్థలంగానే భావిస్తారని ముఖ్యమంత్రి మాటిచ్చారు. తెలంగాణ, హైదరాబాద్ ను అభివృద్ధి చేసేందుకు ముఖమంత్రి రేవంత్ రెడ్డి ఎంచుకున్న దార్శనికతకు మారుబేని నెక్స్ట్ జనరేషన్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ దై సకాకురా అభినందించారు. తెలంగాణలో పెట్టు-బడులకు ఆసక్తి ప్రదర్శించారు. అక్కడున్న అవకాశాలను వినియోగించుకునేందుకు ముందువరుసలో ఉంటామని అన్నారు. మారుబేని కంపెనీ ప్రపంచవ్యాప్తంగా 65 దేశాలలో 410 కి పైగా గ్రూప్ కంపెనీల ద్వారా వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఆహారం, వ్యవసాయ ఉత్పత్తులు, లోహాలు, గనులు, ఇంధనం, విద్యుత్తు, కెమికల్స్, మౌలిక సదుపాయాలు, ఫైనాన్స్ లీజింగ్, రియల్ ఎస్టేట్, ఏరోస్పేస్ , మొబిలిటీ- రంగాలలో ఈ కంపెనీ అగ్రగామిగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 50,000 మందికి పైగా ఉద్యోగులను నియమించింది.

సోనీ సంస్థను సందర్శించిన రేవంత్ బృందం

కొత్త ఉత్పత్తులపై ఆసక్తిగా తెలుసుకున్న సిఎం

హైదరాబాద్,ఏప్రిల్17(ఆర్ఎన్ఎ): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం గురువారం జపాన్‌లో సోనీ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించింది. సోని కంపెనీకి చెందిన యానిమేషన్ అనుబంధ సంస్థ క్రంచైరోల్ బృందాన్ని కలుసుకుంది. తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం అధికారిక పర్యటనలో భాగంగా సోనీ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించింది. సోనీ కార్పొరేషన్ తయారు చేస్తున్న కొత్త ఉత్పత్తులు, చేపడుతున్న కొత్త కార్యక్రమాలను ఆ కంపెనీ ప్రతినిధులు ప్రదర్శించారు. ఉత్పత్తులతో పాటు- వారి పని తీరును ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సందర్భంగా సోనీ కంపెనీ యానిమేషన్ అనుబంధ సంస్థ క్రంచైరోల్‌పై వివరణాత్మక చర్చలు జరిపింది. యానిమేషన్, వీఎఫ్ఐ మరియు గేమింగ్ రంగాలలో హైదరాబాద్ లో ఉన్న అవకాశాలు, అనుకూలతలను తెలంగాణ బృందం కంపెనీ ప్రతినిధులకు వివరించింది. ఎండ్-టు--ఎండ్ ప్రొడక్షన్ సామర్థ్యాన్ని కలిగి ఉండే అత్యాధునిక ఫిల్మ్ సిటీ- ఏర్పాటు- చేయాలనే ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తన భవిష్యత్తు విజన్ ను వారితో పంచుకున్నారు.

# హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ నేతల ధర్నా

మొదటిపేజీ తరువాయి

ఏఐసీసీ పిలుపు మేరకు బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్ నేతృత్వంలో నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం, ఈడీ వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# ప్రభుత్వాన్ని కూలగొట్టాల్సిన ఖర్మ మాకు లేదు: కేటీఆర్

మొదటిపేజీ తరువాయి


మాటల వేట సీఎందే కానీ.. సీఎస్, అధికారులు బలిపశువులవుతున్నారని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు.

హైదరాబాద్: ప్రభుత్వాన్ని కూలగొట్టాల్సిన ఖర్మ తమకు లేదని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "బంగ్లా తరహాలో జనమే రోడ్లపైకి వచ్చి ప్రభుత్వాన్ని పడగొడతారు. ఎంతో మంది నియంతలకు ప్రజలకు గుణపాఠం చెప్పారు. రేవంత్‌రెడ్డి ఐదేళ్లు సీఎంగా ఉండాలని కోరుకుంటున్నా. మళ్లీ 20 ఏళ్ల వరకు ప్రజలు కాంగ్రెస్‌కు ఓటు వేయరు. ప్రజలకు కూడా అన్ని విషయాలు అర్థం కావాలి. సీఎం ఆర్థిక దోపిడీ, పర్యావరణ విధ్వంసంపై సిట్టింగ్ జడ్జి లేదా స్వతంత్ర దర్యాప్తు సంస్థతో విచారణ చేయాలి. మరొకరు సీఎం స్థానంలో ఉంటే కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో సుప్రీంకోర్టు వ్యాఖ్యలతో రాజీనామా చేసేవారు. రేవంత్‌రెడ్డికి ధైర్యం ఉంటే భద్రత లేకుండా జనంలోకి వెళ్లాలి

మాటల వేట సీఎందే కానీ.. సీఎస్, అధికారులు బలవుతున్నారు. ఐఏఎస్, అటవీ అధికారుల వంతైంది.. ఇతర అధికారులూ జాగ్రత్తగా ఉండాలి. రేవంత్‌రెడ్డి సైన్యంలా కొందరు పోలీసులు వ్యవహరిస్తున్నారు. ఇష్టానుసారం కేసులు పెట్టిన వారిపై సుప్రీంకోర్టును ఆశ్రయిస్తాం. రేవంత్‌రెడ్డి ప్రైవేటు ముఠాలా పని చేస్తున్న పోలీసులు ఊచలు లెక్కించాల్సి వస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వ వ్యవహారాన్ని సుప్రీంకోర్టు ఎండగట్టింది.

భాజపాకు చిత్తశుద్ధి ఉందా? లేదా? అనే దానిపై నెలాఖరు వరకు ఎదురుచూస్తాం. నెలాఖరులో భారాస భేటీ తర్వాత కేంద్ర ప్రభుత్వ సంస్థల వద్దకు వెళ్తాం. ఆధారాలతో సహా వాటికి అందజేస్తాం. అప్పటికీ స్పందించకపోతే ప్రజాక్షేత్రంలో భాజపాను ఎండగడతాం. రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని భాజపా కాపాడుతోందని చెప్పాల్సి వస్తుంది. సుప్రీంకోర్టు తీర్పును రాష్ట్ర ప్రభుత్వం తుంగలో తొక్కింది. ఆర్థిక దోపిడీ, పర్యావరణంపై దాడి విషయంపై ప్రధాని స్పందించాలి. స్పందించకపోతే ఆయనకు కూడా పాపంలో వాటా ఉందని భావించాల్సి వస్తుంది. చిత్తశుద్ధి ఉంటే రేవంత్‌రెడ్డి బయటకు రావాలి. ఫార్ములా ఈ రేసులో మంత్రిగా విధాన నిర్ణయాలు తీసుకున్నా అని చెప్పా.. అంతేకానీ అధికారులను బలి చేయలేదు. ఫార్ములా ఈ రేసులో అభ్యంతరం ఉంటే నేను బాధ్యత తీసుకుంటా" అని కేటీఆర్ తెలిపారు.

# ఇంటర్ ఆర్ట్స్, భాషా సబ్జెక్టుల్లో.. అంతర్గత మార్కులు




మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: ఇంటర్‌లో ఆర్ట్స్ గ్రూపుతోపాటు భాషా సబ్జెక్టుల్లో అంతర్గత(ఇంటర్నల్) మార్కులు ప్రవేశపెట్టాలని ఇంటర్ బోర్డు భావిస్తోంది. 100 మార్కుల్లో 20 మార్కులకు ప్రాజెక్టులు/అసైన్‌మెంట్ తదితరాల పేరిట ఇంటర్నల్ మార్కులు కేటాయించి..80 మార్కులకు రాత పరీక్ష జరపాలన్నది ఆలోచన. ఈ మేరకు బోర్డు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదించింది. రాష్ట్రంలో ఆంగ్లం సబ్జెక్టులో 2023-24 విద్యా సంవత్సరంలో ప్రథమ సంవత్సరంలో ప్రాక్టికల్స్‌కు 20 మార్కులు కేటాయించారు. 2024-25 విద్యా సంవత్సరంలో ద్వితీయ సంవత్సరానికీ అదే విధానాన్ని అమలు చేశారు. అదే తరహాలో భాషా సబ్జెక్టులతోపాటు హెచ్ఈసీ, ఎంఈసీ, సీఈసీ గ్రూపుల్లో అంతర్గత మార్కులు ఇవ్వాలన్నది బోర్డు ప్రతిపాదన. జూన్ నుంచి ప్రారంభమయ్యే విద్యా సంవత్సరం(2025-26) నుంచి ఇంటర్ పాఠ్య ప్రణాళిక (సిలబస్)లో మార్పులు చేస్తున్నారు. ఈ క్రమంలోనే సిలబస్ రివిజన్ కమిటీల్లోని నిపుణుల సిఫారసు మేరకు ఆయా ప్రతిపాదనలను ఇంటర్‌బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య ప్రభుత్వానికి అందజేశారు.

### ఒక్కో సంవత్సరం 15 మార్కుల చొప్పున

ప్రస్తుతం ఎంపీసీ గ్రూపులో భౌతిక, రసాయనశాస్త్రాలకు, బైపీసీ గ్రూపులో భౌతిక, రసాయన సబ్జెక్టులతోపాటు జంతు, వృక్ష శాస్త్రాలకు ద్వితీయ సంవత్సరంలో ప్రయోగ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఒక్కో సబ్జెక్టుకు 30 మార్కులు కేటాయిస్తారు. ఒకేషనల్ గ్రూపుల్లో మాత్రం ప్రథమ, ద్వితీయ సంవత్సరాల్లోనూ ప్రాక్టికల్స్ నిర్వహిస్తున్నారు. ఇదే తరహాలో ఎంపీసీ, బైపీసీ గ్రూపుల్లోనూ మొదటి సంవత్సరంలో ప్రయోగ పరీక్షలు జరపాలన్నది బోర్డు ప్రతిపాదన. అప్పుడు ఒక్కో సబ్జెక్టుకు ఫస్టియర్‌లో 15, సెకండియర్‌లో 15 మార్కుల చొప్పున కేటాయిస్తారు.

### ప్రభుత్వం అంగీకరిస్తుందా?

ఈ విద్యా సంవత్సరం(2025-26) నుంచి పాఠ్య ప్రణాళికలో కీలక మార్పులు జరగనున్నాయి. రసాయనశాస్త్రంలో ఆరు అధ్యాయాలను ఎన్‌సీఈఆర్‌టీ తొలగించినందున ఇక్కడా తొలగించనున్నారు. గణితం, భౌతికశాస్త్రంలోనూ 15-20 శాతం భారం తగ్గే అవకాశం ఉంది. భౌతికశాస్త్రంలో తొలగించే పాఠ్యాంశాల స్థానంలో కృత్రిమ మేధ, రోబోటిక్స్ లాంటి అంశాలపై అవగాహన కల్పించే అంశాలను చేర్చనున్నారు. సిలబస్ మార్పుపై ప్రభుత్వం, నిపుణులు సహా ఎవరికీ భిన్నాభిప్రాయాలు ఉండకపోవచ్చని తెలుస్తుండగా..అంతర్గత మార్కులు, మొదటి సంవత్సరంలో ప్రయోగపరీక్షలపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందోనన్న ఉత్కంఠ నెలకొంది.

### పదిలో తొలగించి.. ఇంటర్‌లో అమల్లోకి తెస్తే..

వాస్తవానికి ఇంటర్నల్ మార్కుల వ్యవస్థ ఉన్నత విద్యలోని అన్ని కోర్సుల్లోనూ అమల్లో ఉంది. కొన్నేళ్లుగా పదో తరగతిలోనూ అమలుచేస్తున్నారు. అధిక శాతం ప్రైవేట్ పాఠశాలలు అంతర్గత మార్కుల వ్యవస్థను ప్రహసనంగా మార్చివేశాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో సర్కారు 2025-26 విద్యా సంవత్సరం నుంచి వాటిని తొలగిస్తున్నట్లు ఇప్పటికే జీవో జారీ చేసింది. ఈ సమయంలో ఇంటర్‌లో వాటిని అమల్లోకి తేవడానికి సర్కారు అంగీకరిస్తుందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
శుక్రవారం ఏప్రిల్ 18 2025

# స్లాట్‌బుకింగ్ పై రైటర్ల ఆందోళన

## కొత్త విధానం వద్దు - పాత విధానం ముద్దు

**- మేడ్చల్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ లో ధర్నా**

**కరుణాకర్ మల్లిగారి,కరపత్రం ప్రతినిధి**

స్టాంపులు రిజిస్ట్రేషన్ల విభాగంలో మార్పుల పేరుతో సీఎం శ్రీ రేవంత్‌రెడ్డి డాక్యుమెంట్ రైటర్స్‌కు ఉపాధిని లేకుండా చేస్తున్నారని, ఈ విధానాన్ని ఉపసంహరించుకోవాలని డాక్యుమెంట్ రైటర్స్ డిమాండ్ చేశారు.గురువారం మేడ్చల్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట వారు ఆందోళన చేపట్టారు. మేడ్చల్ లోని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట మొత్తం డాక్యుమెంట్ రైటర్స్ అంతా కలిసి ఈ స్లాట్ విధానం పట్ల పెద్ద ఎత్తున తమ నిరసన తెలియ జేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం నిరుద్యోగులకు ఉపాధి కల్పించకపోగా, వారు ఎంచుకున్న ఉపాధిని దెబ్బతిస్తున్నదని మండిపడ్డారు.ఈ విషయంలో గతంలోనే డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ కు వినతి పత్రం అందజేశామని డాక్యుమెంట్ రైటర్ శ్రీ తుడుం కృష్ణ కరపత్రం తో అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్యుమెంట్ రైటర్స్ ఎస్.రమేష్, నవీన్,లక్ష్మణ్,రవీంద్ర రెడ్డి, రామారావ్, రామగణేష్, జంగయ్య,అక్బర్, జితు, బాలరాజ్ ఇంకా ఇతర రైటర్లు




పాల్గొన్నారు.యూనియన్ అధ్యక్షుడు నవీన్, తుడుం కృష్ణ మీడియాతో మాట్లాడుతూ ఈ కొత్త స్లాట్ విధానం వల్ల తలెత్తిన డాక్యుమెంట్ రైటర్ల గోడు ప్రభుత్వం అర్థం చేసుకుని న్యాయం చేయాలని,తగు మార్పులు చేసి ఆదుకోవాలని కోరారు.

**15నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్లు : డీఐజీ**

ఇక నుంచి ప్లాట్లు, భూములు రిజిస్ట్రేషన్లు సబ్‌రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో 15నిమిషాల్లోనే చేయించుకోవచ్చని స్టాంపులు, రిజిస్ట్రేషన్ల విభాగం అధికారిణి ట్వింకిల్ తెలిపారు. గురువారం ఆమె మీడియా సమావేశంలో కరపత్రం తో ఈ విషయం చెప్పారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. భూములు, ప్లాట్లు రిజిస్ట్రేషన్ల కోసం తొలుత పైలట్ ప్రాజెక్ట్‌గా రంగారెడ్డి జిల్లాలోని సరూర్‌నగర్,




చంపాపేట, మహేశ్వరం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ప్రభుత్వం ఈ విధానం ప్రవేశపెట్టిందని వివరించారు.

**కొత్త సీసాలో పాత సారా**

రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆర్భాటం చేసి,కొత్త విధానం అంటూ పస లేని స్లాట్ విధానం ప్రవేశ పెట్టిందని బిఆర్ఎస్ మేడ్చల్ పట్టణ శాఖ అధ్యక్షుడు శ్రీ భాస్కర్ యాదవ్ అన్నారు..ధరణి పోర్టల్ స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి పోర్టల్ లో కూడా కొత్తదనం ఏమీ లేదని అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వ ప్రజారంజక పథకాలను కాదని తీసుకొస్తున్న కొత్త విధానాల్లో ఎక్కడా కొత్తదనం లేదని అన్నారు.ధరణి, భూభారతిలో తేడా ఏమిటో తెలియక జనం ముక్కు మీద మూతి మీద వేళ్లు వేసుకుంటున్నారని భాస్కర్ యాదవ్ విమర్శించారు.

# దేశానికి యువతే సంపద, శక్తి,రక్షణ



**- ఎన్వైపీ రాష్ట్ర అధ్యక్షులు కన్నవేణి యాదవ రాజు**

**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**

షహీద్ సర్దార్ భగత్ సింగ్ రాజ్ గురుదేవ్, సుఖ దేవుల 94వ వర్ధంతి పురస్కరించుకొని అంతర్జాతీయ స్థాయిలో 20 దేశాలలో జరిగిన రక్తదాన మహొూత్సవ శిబిరాలలో తెలంగాణలో 33 జిల్లాలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి 15 వేల మంది యువతతో రక్తదానం చేయించడం జరిగిందనీ ఎన్వైపీ రాష్ట్ర అధ్యక్షులు కన్నవేణి యాదవ రాజు తెలిపారు. కార్యక్రమము మార్చి 16వ తేదీన మహబూబ్నగర్లో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో డాక్టర్ ఏ నటరాజ్ చైర్మన్ ఆధ్వర్యంలో ప్రారంభించబడి ఏప్రిల్ 16న కార్యక్రమాన్ని గోదావరిఖనిలో ముగించడం జరిగినదనీ తెలిపారు. కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరు కూడా తమ వంతు సామాజిక బాధ్యతగా స్వీకరించి పూర్తిగా మద్దతు ప్రకటించి యువతను ధన్యవాదాలు తెలిపారు. ఇందులో పాల్గొన్న ప్రతి వ్యక్తికి కూడా ప్రశంస పత్రాన్ని అందజేయడం జరిగిందనీ, ప్రముఖుల చేతుల మీదుగా ఆర్గనైజేషన్కు సెప్టెంబర్ లో జరిగే ఢిల్లీ కార్యక్రమాల్లో అంతర్జాతీయ లాక్ సేవ అవార్డు, బుక్కవోలు రికార్డ్ లండన్ ప్రశంస పత్రాలను అందజేయడం జరుగుతుందనీ ఆయన పేర్కొన్నారు.

# మందుబాబులకు బ్యాడ్ న్యూస్

## ఉచిత లబ్ధిదారులకు గుడ్ న్యూస్

**- లిక్కర్ ధరలు పెంపు**
**- తాగుబోతులు ఊగితేనే ప్రభుత్వం నిలబడుతుంది**

**కరుణాకర్ మల్లిగారి,కరపత్రం ప్రతినిధి**

తెలంగాణలో లిక్కర్ ధరలు మళ్లీ పెరిగే అవకాశం కనిపిస్తున్నది.అయితే బిగ్ రిలీఫ్ ఏంటి అంటే, చీఫ్ లిక్కర్‌కు ధరల పెంపు నుంచి పూర్తిగా మినహాయింపు ఉంటుందట.ధరల పెంపుపై బేవరేజిస్ కార్పొరేషన్ అధికారులు కసరత్తు చేస్తున్నారు. త్వరలో ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనున్నారు.

**తెలంగాణలో మందుబాబులకు బ్యాడ్ న్యూస్**

ఇటీవలే బీర్ల ధరలు పెరగ్గా.. తాజాగా ఇతర లిక్కర్



ధరలు కూడా పెంచేందుకు ప్రభుత్వం సమాయత్తమవుతోంది.అయితే బడుగు వర్గాలు ఎక్కువగా సేవించే.. చీఫ్ లిక్కర్ ధరలో ఎలాంటి సవరణ ఉండదని సమాచారం. ఎక్కువ ధరలు కలిగిన లిక్కర్ పైనే, కాస్త పెంపు ఉంటుందని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం ఈ అంశంపై మదింపు జరుగుతుంది. ఎం.ఆర్.పి ధర ఆధారంగా రేట్ల పెంపు ఉంటుంది. బాటిల్ రేటు రూ.500 కంటే ఎక్కువ ఉన్న లిక్కర్‌పైన కనీసం 10 శాతం పెంచాలన్నది ప్రభుత్వ ఆలోచనగా చెబుతున్నారు. రెండు, మూడు రకాల ధరల పెంపు ప్రపోజల్స్ అధికారులు ప్రభుత్వం ముందు ఉంచనున్నారు. ఆయా విధానాల్లో ఎంత ఆదాయం సమకూరుతుందో కూడా రిప్రజెంటేషన్ ఇవ్వబోతున్నారు. వాటిపై ప్రభుత్వం రివ్యూ చేసి, ఫైనల్‌గా నిర్ణయం తీసుకుంటుంది. లిక్కర్‌పై రేట్ల పెంపు ద్వారా ప్రభుత్వ ఖజానాకి ఏడాదికి రూ. 2000 కోట్ల మేర అదనపు ఆదాయం సమకూరుతుంది అన్నది అధికారుల అంచనా.

**నోట్:**

ప్రభుత్వ ఉచిత పథకాలకు డబ్బు ఎవరిస్తారు.
తాగుబోతులే ఇవ్వాలి.
ఆ టాక్స్ లతోనే కదా ! ప్రభుత్వం నడిచేది.

# రాయికోడ్ డివిజన్ ఆత్మ కమిటీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం



**- హాజరు కానున్న వాస్తవ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి**

**కరపత్రం సంగారెడ్డి ప్రతినిధి:**

సంగారెడ్డి జిల్లా ఆందోలు నియోజకవర్గం రాయికోడ్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్, నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహొూత్సవ కార్యక్రమం శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హాజరై ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. ఇందుకోసం నిర్వాహకులు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేశారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ గురువారం అధికారిక ప్రకటన ద్వారా తెలిపారు.

# కార్మికుల పెండింగ్ జీతలకు మూడు కోట్లకు 10శాతం కమిషన్ ఇస్తే రిలీజ్ చేస్తారా.

**- హాస్పిటల్ సూపరింటెండెంట్ పెండింగ్ జీతాల కోసం ఇచ్చిన హామీనీ నిలబెట్టుకోలేదు.**
**- కార్మికుల జీతలకు మూడు కోట్లు చెక్ ఇచ్చిన ఉపయోగం లేకుంటే ఉంది.**
**- బండారి శేఖర్ గౌరవ అధ్యక్షులు**

**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**

కరీంనగర్ ప్రభుత్వ హాస్పటల్ వర్కర్స్ & ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో హాస్పటల్ ముందు పెండింగ్ జీతాలు ఇవ్వాలని కార్మికులు విధులు బహిస్కరించి ధర్నా చేయడం జరుగుతున్నది. ఈ సందర్భంగా యూనియన్ గౌరవ అధ్యక్షులు బండారి శేఖర్ మాట్లాడుతూ కార్మికుల పెండింగ్ జీతలకు డిఎమ్ఈ హైదరాబాద్ వారు మూడు కోట్లు చెక్ రిలీజ్ చేసిన ఇంకా పెండింగ్ లో ఉండటం ఏమిటని ప్రశ్నించారు. మూడు కోట్లకు 10శాతం కమిషన్ ఇస్తే రిలీజ్ చేస్తారా అని ప్రశ్నించారు. అట్లా అయితే కార్మికులం అందరం కలసి బిచ్చమెత్తి ఇస్తామని అన్నారు. ప్రభుత్వ హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. వీరారెడ్డి కార్మికులకు మూడు నెలల పెండింగ్



జీతాలు రెండు రోజుల్లో పూర్తిస్థాయిలో చెల్లిస్తామని ఇచ్చిన హామీ మేరకు గత వారం క్రితం సమ్మె విరమించినము, కానీ పెండింగ్ జీతాలు ఇవ్వడంలో అధికారులు విఫలమైనరాని విమర్శించారు. కార్మికులు అంటేనే అధికారులు, ప్రభుత్వాలు చిన్న చూపు చూస్తున్నారని అన్నారు. మూడు నెలలు జీతాలు ఇవ్వకుంటే కార్మికులు ఎలా బతకాలని ప్రశ్నించారు. చేసిన పనికి జీతం ఇవ్వాలని ధర్నా చేస్తే అధికారులు కార్మికుల వద్దకు వచ్చి బెదిరిస్తున్నారని వాపోయారు. వరంగల్ నుండి లేదా కూలీలను తెచ్చి హాస్పటల్లో పనిచేపిస్తామని వారికీ రోజుకు 500/-లు ఇస్తామని ప్రభుత్వ హాస్పటల్ అధికారులు బెదిరింపులు చేస్తున్నారని అన్నారు. అవే డబ్బులు కార్మికులకు ఇస్తే చేస్తారు అంటే ఇవ్వమని అంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల జీతాల కోసం డిఎమ్ఈ హైదరాబాద్వారు 3కోట్ల చెక్ ఇచ్చిన ఫైనాన్స్ నుండి అప్రూవల్ రాలేదని కోర్రిలు పెడుతున్నారనీ అన్నారు. కార్మికుల జీతాల బడ్జెట్ కూడా ప్రభుత్వ ప్రభుత్వానికి 10 శాతం కమిషన్ ఇవ్వాళా అని ప్రశ్నించారు. పెండింగ్ జీతాలు వచ్చే వరకు విధులు బహిస్కరించి ధర్నా చేస్తామని అన్నారు. ప్రభుత్వాన్ని గొంతమ్మ కోరికలు కోరడం లేదని కార్మికుల మూడు నెలల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని ప్రతినెల 5వ తేదీలోపు కార్మికులకు జీతాలు చెల్లించాలి. కార్మికులచే టాయిలెట్స్, బాత్రూమ్స్ క్లీనింగ్ చేయించకూడదని, దీనికోసం ప్రత్యేక స్కావెంజర్స్ నియమించాలని. కార్మికులకు గుర్తింపు కార్డులు, రెండు జతల బట్టలు ఇవ్వాలని, పిఎఫ్, ఇఎస్ఐ సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రంలో యూనియన్ అధ్యక్ష, కార్యదర్శిలు పి. అరుణ్, టి. కళావతి, , నాయకులు సుమన్ , మహేష్, మౌనిక, రాజయ్య, రజిత, అరుణ కార్మికులందరు పాల్గొన్నారు.

# ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి



**- మానవ వికాస వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రొంటాల బుచ్చయ్య**

**కరపత్రం-హుజురాబాద్:**

ప్రతి ఒక్కరూ వారి ఆరోగ్యల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని మానవ వికాస వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రొంటాల బుచ్చయ్య సూచించారు. గురువారం మామిళ్ల వాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో కాకతీయ కాలనీ లో మహిళల ఆరోగ్యం పై ప్రత్యేక హెల్త్ క్యాంపు నిర్వహించారు. ప్రతి గురువారం హెల్త్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. తగు సూచనలు చేశారు. అనంతరం వైద్యురాలు జేరిన క్షయ వ్యాధిపై అవగాహన కల్పించారు. టీబీ మూడు వారాలపాటు దగ్గు జ్వరము అలసటగా ఉన్నప్పుడు ప్రభుత్వ ఆసుపత్రిలోకి వెళ్లి పరీక్షలు చేసుకోవలన్నారు. ఒకవేళ టీబి నిర్ధారణ అయితే హాస్పిటల్లో ప్రతినెల ఉచితంగా మందులు ఇస్తారని, క్రమం తప్పకుండా ప్రతిరోజు డాక్టర్లు చెప్పినట్టుగా మందులు వాడినట్లయితే ఆరు నెలల్లో మనకు తగ్గుతుందన్నారు. టీబి నుండి విముక్తి చెంది సెవ్ ఇండియాగా సాధించుకున్న వారము అవుతామని ప్రతి ప్రతి ఒక్కరూ ఈ విషయాన్ని అర్థం చేసుకొని సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ కోఆర్డినేటర్ గీతాంజలి, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కృష్ణవేణి విద్యాసంస్థలో ఏఐపై అవగాహన సదస్సు

**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**

గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలోని కృష్ణవేణి విద్యాసంస్థలో బుధవారం ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటలిజెంట్ టెక్నాలజీ)పై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంజుల శ్రీనివాస్ రెడ్డి, ఈడోస్ ఎగ్జిక్యూటివ్ ఏ.రమేష్ పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా కృష్ణవేణి పాఠశాల డైరెక్టర్ మంజుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యలో మార్పు అంటే అది కృష్ణవేణికే సాధ్యం అనే నినాదంతో విద్యార్థులలో విద్యతోపాటు జ్ఞానాన్ని కృత్రిమ మేధస్సు ద్వారా నేర్పించుటకై పెద్దపల్లి జిల్లాలోనే మొట్టమొదటిసారిగా కృష్ణవేణి పాఠశాలలో రాబోవు సంవత్సరంలో ఏఐ టెక్నాలజీని ప్రారంభిస్తున్నామని సంతోషాన్ని వ్యక్తపరచడం జరిగినది. ఈ టెక్నాలజీ ద్వారా పిల్లలకు చాలా సులువుగా అర్థమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి విద్యాసంస్థల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి, రామకృష్ణ, సత్యనారాయణ, శైలజ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు




**కరపత్రం బాన్సువాడ ఏప్రిల్ 17**
బాన్సువాడ పట్టణంలోని ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం బేతాళ స్వామి జాతర సందర్భంగా ప్రజలకు మంచినీటి సౌకర్యం కొరకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు రమేష్ యాదవ్ మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా ఫ్రెండ్స్ యూత్ సభ్యుల సహకారంతో చలివేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాశీనాథ్, మంజూర్, దామోదర్,అశోక్, అరవింద్, సుధాకర్, నరేందర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక శాఖ అధికారిపై చర్యలు తీసుకోవాలి.



**సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి**
బోధన్ కార్మిక శాఖ అధికారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు కోటగిరి మండలం రానంపల్లి గ్రామానికి చెందిన ఎర్రోళ్ల శాంత బోధన్ సబ్ కలెక్టర్ కు కార్మిక శాఖ అధికారి వ్యవహార శైలిపై ఫిర్యాదు చేశారు. శాంత భర్త పేరుపై వీరేశం లేబర్ కార్డు కలిగి ఉన్నారు.కుమార్తె వివాహం కావడంతో కార్మిక శాఖ అందించే సహాయం కోసం శాంతి కార్మిక శాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకుంది. దరఖాస్తు చేసుకుని పదమూడు నెలల గడిచినప్పటికీ కార్మిక శాఖ అధికారి కార్యాలయం చుట్టూ తిప్పించుకుంటున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. కార్మిక శాఖ అధికారి వ్యవహార శైలి పై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఏఐఎస్ బి విద్యార్థి సంఘం నాయకులు నాగరాజు, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

# బోధన్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాములు ను సత్కరించిన ఆర్యవైశ్యులు...





**సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి**
బోధన్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గా ఏకగ్రీవంగా ఎన్నికైన బల్లెవర్ రాములు, ఎస్ఐ గా పదోన్నతి పొందిన కొత్త రవీందర్ లను ఆర్య వైశ్య సంఘం ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి చిదుర ప్రదీప్ గుప్త, జిల్లా వాసవి సేవాదళ్ అధ్యక్షులు వాసర గంగాధర్, ఉమ్మడి జిల్లా మాజీ గౌరవ అధ్యక్షులు కొత్త రాజేశ్వర్, బోధన్ కొత్త బస్టాండ్ వైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి బంధం సత్యనారాయణ, శ్రీ కన్యకాపరమేశ్వరి ఆలయ కమిటీ అధ్యక్షులు గంజి వెంకటేశం, కోశాధికారి పబ్బ మురళి, వాసవి క్లబ్ మాజీ అధ్యక్షులు పార్శి శ్రీదర్, మాసెట్టి నర్సయ్య, సంఘ సభ్యులు పాల్గొన్నారు


# ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు...



**సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి**
బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ని బోధన్ కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తూము శరత్ రెడ్డి జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ నాయకులతో కలిసి గురువారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి నివాసంలో ఎమ్మెల్యే ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తూము శరత్ రెడ్డి ని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెంజల్ మండల అధ్యక్షులు ముబిన్ ఖాన్, బోధన్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యగ్నేష్ గంగోని, సీనియర్ నాయకులు గుండేటి రాములు తదితరులు ఉన్నారు.

# అక్రమ వడ్డీ వ్యాపారులపై పోలీసుల మెరుపు దాడులు దాడులు...

**- సీపీ ఆదేశాలతో విస్తృత స్థాయిలో దాడులు..**



**సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి**
నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ఆదేశాల మేరకు బోధన్ డివిజన్ పోలీసులు అక్రమ వడ్డీ వ్యాపారులపై గురువారం తెల్లవారుజామున ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. ఎలాంటి అనుమతులు లేకుండా, రిజిస్ట్రేషన్ సైతం లేకుండా అనేక మంది అక్రమంగా ఫైనాన్స్ లను ఏర్పాటు చేసి అక్రమ వడ్డీ దందా నిర్వహిస్తున్నారని ఫిర్యాదుల మేరకు ఈ దాడులు జరిపారు. సామాన్య, పేద కుటుంబాలకు చెందిన వారి అవసరాలను ఆసరాగా చేసుకొని ఫైనాన్స్ పేరుతో వారి వద్ద నుండి అధిక వడ్డీలు వసూలు చేస్తూ ఆర్థికంగా మరింత ఇబ్బందులకు గురిచేస్తున్న అక్రమ వడ్డీ వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య హెచ్చరించారు.

# మైనర్లు వాహనాలు నడపరాదు...



**సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి**
మైనర్లు వాహనాలు నడపరాదని, నడిపిస్తే కఠిన చర్యలు ఉంటాయని పట్టణ ఎస్.హెచ్.ఓ వెంకటనారాయణ పేర్కొన్నారు. గురువారం బోధన్ పట్టణంలో వాహనం నడుపుతున్న మైనర్ బాలుని పట్టణ ఎస్ఐ భాస్కరా చారి, ట్రాఫిక్ ఏ ఎస్ఐ లు పట్టుకొని పట్టణ పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు పట్టణ సీఐ వెంకటనారాయణ తెలిపారు. మైనర్లకు వాహనాలు ఇచ్చిన వాహనాల యజమానులపై, తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

# ఆటో సైడ్ సీట్లు తొలగించిన ట్రాఫిక్ సిబ్బంది...




**సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి**
బోధన్ పట్టణంలో తిరుగుతున్న ఆటో లలో ఉన్న సైడ్ సీట్లను ట్రాఫిక్ సిబ్బంది తొలగించారు. గురువారం ట్రాఫిక్ సీఐ చందర్ రాథోడ్ ఆధ్వర్యంలో ఆటో లను తనిఖీ చేపట్టారు. ఆటో డ్రైవర్ సీటు పక్కనున్న సీట్లను తొలగించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సిఐ అన్నారు.

# శివాజీ విగ్రహానికి అడ్డంగా ఉన్న బట్టను తొలగించాలని మంత్రికి వినతి




**కరపత్రం,ఏర్గట్ల,ఏప్రిల్ 17 :**
మండల కేంద్రం మోర్తాడ్లోని ప్రజానిలయంలో బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ రెడ్డి నిజామాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి వర్యులు జూపల్లి కృష్ణరావుకి ఏర్గట్లలో ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ విగ్రహ ప్రతిష్టాపన జరిగినందున తగిన అనుమతి ఇప్పించి,విగ్రహంపైన అడ్డంగా ఉన్న బట్టను తొలిగించాలని గ్రామ యూత్ సంఘాల సమాఖ్య తరపున ఏర్గట్ల టౌన్ కాంగ్రెస్ పార్టీ వినతి పత్రం అందచేసినట్లు వారు తెలిపారు.

# పోషణ పక్వాడ కార్యక్రమం...



**సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి**
బోధన్ పట్టణంలోని ద్యాకంగల్లిలో గల అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. గురువారం అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు లోకేశ్వరి, పార్వతి, స్వరూప రాణి, ఇందిరా లు పోషకాహారం గురించి, పిల్లలకు అందించాల్సిన పౌష్టికాహారం గురించి వివరించారు. గర్భిణీ స్త్రీలలో రక్తహీనత రాకుండా ఉండాలంటే తాజా కూరగాయలు, పండ్లు ఆకుకూరలు, చిరుధాన్యాలు,పాలు సమృద్ధిగా తీసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఆకుకూరలు, చిరు ధాన్యాలను తినడం వల్ల ఆరోగ్యంగా ఉండొచ్చని తెలిపారు. పిల్లలకి బయట జంక్ ఫుడ్ పెట్టొద్దని ఇంట్లో తయారుచేసిన పౌష్టికాహారం మాత్రమే పెట్టాలని సూచించారు.

# దేశంలో కాంగ్రెస్ ఎదుగుదల చూసి ఓర్వలేకనే అక్రమ కేసులు.... కార్పొరేషన్ చైర్మన్



**కరపత్రం బాన్సువాడ ఏప్రిల్ 17**
దేశంలో కాంగ్రెస్ పార్టీ ఎదుగుదలను చూసి ఓర్వలేకనే కేంద్ర ప్రభుత్వం సోనియాగాంధీ, రాహుల్ గాంధీ ల పై నేషనల్ హెరాల్డ్ అక్రమ కేసులు నమోదు చేయడం అన్యాయమని కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ అన్నారు. గురువారం బాన్సువాడ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పిలుపుమేరకు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా అన్నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు కాలేక్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, సొసైటీ చైర్మన్ కృష్ణారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నార్ల సురేష్ గుప్తా,అలిబిన్ అబ్దుల్లా, నాయకులు గురువినయ్, ఎజాస్, అజీమ్, జహీర్, రహీస్, నరసన్న చారి, రేంజర్ల సాయిలు, అందే రమేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అన్నను చంపిన కేసులో తమ్మునికి జీవిత కారాగార శిక్ష...

**సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి**
అన్న ను చంపిన కేసులో తమ్ముడు జీవిత ఖైదుకు గురయ్యాడు. వివరాల ప్రకారం తన అన్న ను హత్య చేసిన కేసులో నిజామాబాద్ జిల్లా పోతంగల్ గ్రామానికి చెందిన దిమ్మల వార్ విఠల్ కు జీవిత కారాగార శిక్ష విధిస్తూ గురువారం బోధన్ 5వ అడిషనల్ సెషన్స్ జడ్జ్ రవికుమార్ తీర్పు వెల్లడించారు. 2014వ సంవత్సరంలో కోటగిరి పోలీస్ స్టేషన్ లో నమోదైనా హత్య కేసుని రుద్రూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పనిచేసిన జయేష్ రెడ్డి విచారణ జరిపి కోర్టు నందు ప్రొడ్యూస్ చేయగా నిందితుడికి జీవిత కారాగార శిక్ష, వెయ్యి రూపాయల జరిమానా విధించారు. జరిమానా కట్టని పక్షంలో మరో ఏడాది జైలు శిక్ష అనుభవించాలని తీర్పులో పేర్కొన్నారు. ఇట్టి కేసులో అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్యామ్ రావు వాదనలు వినిపించారు.

# మౌలిక వసతులు కల్పించాలి...



**సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి**
ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి,మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ విఠల్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బోధన్ ఏరియా కార్యదర్శి శంకర్ గౌడ్ మాట్లాడుతూ పట్టణంలోని పాండుఫారం, ఆటోనగర్, బెల్లాల్ ప్రాంతాలలో పేద ప్రజలకు ఇండ్ల స్థలాలను, ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వడం జరిగిందన్నారు. కానీ ఇప్పటివరకు ఆ కాలనీలలో రోడ్లు, మురికినీటి కాలువలు తాగునీటి వసతులు, కరెంటు సదుపాయాలు కల్పించలేదని అన్నారు. ఈ కాలనీలు ఏర్పడి 20 నుంచి 30 ఎల్లైనా మౌలిక వసతులు లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇస్తానని పది సంవత్సరాలుగా మోసం చేసిందన్నారు. ప్రజాపాలనతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కట్టి సిద్ధంగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంచకుండా గత ప్రభుత్వము వలె కాలయాపన చేయడం సరికాదన్నారు. వెంటనే అర్హులైన పేదలను గుర్తించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పేద ప్రజలకు పంచాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. గ్రామంలో నివసిస్తున్న ప్రజలకు గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పని దినాలను 200 రోజులకు పెంచి కూలీ రెట్లను పెంచాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఏరియా కమిటీ సభ్యులు గంగాధర్, పట్టణ కమిటీ సభ్యులు గోపి, ప్రభాస్ దత్తు, తాహీర బేగం, పోచమ్మ, రాజవ్వ, తిప్పమ్మ, బాలమణి కోట సావిత్రి తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ సీనియర్ నాయకులు శరత్ రెడ్డిని సత్కరించిన వీడీసీ సభ్యులు...



**సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి**
బోధన్ పట్టణ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ శరత్ రెడ్డిని వీడీసీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం తూము శరత్ రెడ్డి జన్మదినం సందర్భంగా వీడీసీ అధ్యక్షులు గంగాధర్ రావు పట్వారి ఆధ్వర్యంలో వీడీసీ సభ్యులు పట్టణంలోని శరత్ రెడ్డి నివాసంలో ఆయన ను మర్యాదపూర్వకంగా కలిశారు. పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ కార్యదర్శి బీర్కూర్ శంకర్, కోశాధికారి శ్రీను, సహాయ కార్యదర్శులు సంగ్రామ్, పోశెట్టి, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ పిట్ల సత్యం, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ప్రమోద్,నాయకులు రాములు, విష్ణువర్ధన్, వైద్య తదితరులు ఉన్నారు.